గత శాసన సభ ఎన్నికలు తరువాత. కూడా ఆ సమస్యకు సందర్భశుద్ధి కలదా అని ప్రశ్నించగా అది పాకిస్తాన్‌ను తిమ్మనుకుంటా చేయలేదని ఆయన అన్నారు.

పరిష్కారం విషయంలో కాశ్మీరు తెలియదు. రెండు ప్రభుత్వాలు కలసినపుడు కాశ్మీరు సమస్యను ఎదుర్కొనిరావలసి ఉంటుంది ఆ సందర్భంలో కాశ్మీర్ ప్రజలు ఆ తీర్మానంలో పాల్గొనడం ఉంటుంది.

ఏ ఒప్పందమైనా ప్రజలకు తెలియజెప్పాలి. ఇది ప్రజలకు సజీవంగా ఉన్నవారికి సంబంధించిన సమస్య అన్నది విశ్వసించిన వారన్నారు.

రాష్ట్రం ఆక్రమణ లేకుండా రాష్ట్ర సరిహద్దులను మార్చుచేసే అధికారం కేంద్రానికి లేదని ఆయన స్పష్టంచేశారు. పాక్ ఆక్రమిత ప్రాంతం కూడా రాష్ట్రంలోని భూభాగమేనన్నారు. అందులోని ఏ భాగాన్నయినా భారతప్రభుత్వం పాకిస్తాన్‌కు ఇవ్వదలస్తే అది భారత రాజ్యాంగానికి కూడా వ్యతిరేకమే అగలదు అని అన్నారు.

సమావేశం సందర్భంగా మేము భారతీయులు బంధువులవడంలేదు. దానిని అంగీకరిస్తున్నాము. అని చెప్పారు.

ఈ ముఖ్యమంత్రి శ్రీ షేఖ్ అబ్దుల్లా కూడా సమావేశానికి పోలేకపోయారు.

ఆస్ట్రేలియా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. జి. కాయుడు తిరువాంకూర్ పాంకాయత్తిప్పలో జాలర్ల వారి పరిస్థితి గురించి మాట్లాడుతున్న దృశ్యం. ఈ సమావేశంలో పక్కన కేరళ శ్రీ పి. ఎస్. రావు కూడా ఉన్నారు.

రు. కోటితో ఈ ఏడాది రాష్ట్రంలో పరిశోధన విద్య

పథకం అమలు: మంత్రి శ్రీ పీలంతలి వెల్లడి

తిరుపతి, జనవరి 21: రాష్ట్రంలో ఈ సంవత్సరంలో పరిశోధన విద్య పథకం క్రింద రూ. కోటి ఖర్చుతో అమలు చేయబడుతుందని విద్యా మంత్రి శ్రీ పి. వి. కృష్ణారావు తెలిపారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో, తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో పరిశోధన విద్య కొనసాగుతుందని ఆయన చెప్పారు.

1979—80 సం॥ శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఏర్పడిన తరువాత ఈ పథకం అమలు జరుగుతుందని ఆయన చెప్పారు.

త్రాగునీటి పథకాలకు రూ. 1.5 కోటి

మదనపల్లి, జనవరి 21: మదనపల్లిలో త్రాగునీటి పథకాలకు అవి వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే పథకాలకు కోసం కార్యాలయాలు పెంచుతున్నారు. ఈ పథకాలలో పనిచేస్తున్న కార్మికులు పనిచేయడానికి పోలీసు రక్షణ కావాలని కోరుతున్నారు.

ప్రత్యేక న్యాయమూర్తి నియామకం

మూడో ప్రధాన న్యాయమూర్తి హోదాలో

హైదరాబాద్, జనవరి 21: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మూడో ప్రధాన న్యాయమూర్తి శ్రీ వి. వి. సుబ్బారావు ప్రత్యేక న్యాయమూర్తి శ్రీ ఎన్. పి. గోయెంకా ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు.

రాజోలు నుండి రామలింగరాజు పోటీ

రాజోలు, జనవరి 21: రాజోలు అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడానికి మాజీ మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు తమ ఖరారు ప్రకటించారు. శ్రీ రాజు పోటీచేయవలసిందిగా కోరుతున్న లిఖితపూర్వక విజ్ఞప్తి మేరకు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

పార్లమెంటు సభ్యులు శ్రీ కనుమూరి బాపిరాజు, స్టేట్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎన్. వి. సుబ్బారావు, కాయకులు శ్రీ యుతులు ఎరుముల ప్రభాకరరావు, గుబ్బల తాతయ్య, ఖుందేం సత్యం, కొల్లవెంకన్న, బల్లా కృష్ణప్రసాద్, ఎం. నారాయణ ప్రసంగించారు. శ్రీ రాజు తమమద్దతు తెలిపారు. గత ఎన్నికలలో శ్రీ రాజు పోటీపోయినందుకు విశాదం వెలిబుచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తలవిజ్ఞప్తిని శ్రీ రాజు అంగీకరించారు. (స్వ. వి.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మేజర్ ప్రాజెక్టుల శాఖ

డిస్ట్రిబ్యూటరీ ఇంజనీరువారి కార్యాలయము, వి.పి.డి. స్టార్స్ డివిజన్, ఎన్. ఎస్. ఎల్. సి., చేకులపల్లి.

టెండరు నోటీసు నెం. DB/D3/Auct/Tender/1/77—78

మిగులు విడిభాగములు (కొత్తవి) అమ్మకమునకు

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన యంత్రముల మిగులు విడిభాగములు (కొత్తవి) యథాతథ స్థితిలో అమ్మకమునకు వీలు వేసిన టెండర్లను సా. 14—4—1978 న సా. 4.00 గంటల వరకు ఈ క్రింది సంతకందారునికి స్వీకరించబడి అదే రోజు సా. 4.30 గంటలకు తెరువబడును.

క్ర.సం.	యంత్రం పేరు	బదులు సంఖ్య	బుక్‌వాల్యు లేదా అప్‌సెట్ వాల్యు	ధరావతు
1	2	3	4	5
			రూ—పై	రూ—పై
1.	పిక్లిస్టాలుర్ HD—6 ట్రాక్టరు	243	169119.05	4227.87
2.	పిక్లిస్టాలుర్ HD—11 ట్రాక్టరు	70	92709.45	2320.00
3.	పిక్లిస్ టాలుర్ HD—16 ట్రాక్టర్	665	879311.21	21982.78
4.	పిక్లిస్టాలుర్ HD—21 ట్రాక్టర్	213	246448.75	6160.00
5.	పిక్లిస్ టాలుర్ TS 360 స్క్రాపర్	317	290621.54	7265.55
6.	వి.టి.డి. 6 ట్రాక్టర్	477	185597.88	4639.95
7.	Cat.G.T పిల్ లంక్షెడర్	62	17284.03	4610.00
8.	పాలి డ్యూటీ పిక్ పుల్ లోడర్	3	5929.20	150.00
9.	Cat-D. 8500 పిల్లంక్షెడర్	88	8818.17	210.00
10.	Cat-112 మోటార్ గ్రేడర్	67	26290.40	660.00
11.	Cat. D.W.10 ట్రాక్టర్	451	65852.36	1650.00
12.	డి. టంపర్	126	236827.45	5910.00
13.	టి. డి. 24 ట్రాక్టర్	483	149901.66	3750.00
14.	జీప్ పిపర్ & క్లీన్	178	189327.01	4733.20
15.	వి.టి. టంపర్స్ & గ్రేడర్స్ 384+	271	70088.05	1752.20
16.	పార్డ్‌పన్ మేజర్ ట్రాక్టర్	162	27956.45	699.00
17.	బ్రిగ్స్ స్ట్రాట్టన్ ఇంజన్	22	513.60	15.00
18.	వి.ఎ.టి. డాల్ పంపర్	36	10632.51	265.85
19.	జీప్ పిపర్ ట్రాక్టర్	161	7755.29	193.85
20.	'పిస్' వాషింగ్ ప్లాంట్	84	315.22	10.00
21.	రాక్ మాస్టర్ జాలియర్ క్రైషర్	18	577.60	15.00
22.	క్లిక్ ఇంజన్	105	5982.95	150.00
23.	హెవీ డ్యూటీ కంప్రెసర్	207	80557.90	2013.95
24.	స్కిడ్డా కంప్రెసింగ్ పెట్టి	17	579.95	15.00
25.	పిక్స్‌పన్ ఇంజన్	107	22135.60	553.40
26.	జూపర్ ఇంజన్	5	184.10	10.00
27.	క్రైట్రర్	24	6851.55	175.00
28.	టోడ్ బ్రదర్ ట్రాక్టర్	68	2819.40	75.00
29.	రక్షణ ఇంజన్	85	13209.25	330.25
30.	స్టడ్‌బేకర్ ట్రక్	205	19586.64	489.70
31.	జనరల్ స్పేర్స్	72	10363.88	260.00

టెండరు పెడ్యూల్లు, ఇతర వివరములను ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసు నుండి ఏ పని రోజులో నైనను 3—3—78 నుండి 9—3—1978 వరకు రు. 40.25 లు చెల్లించి పొందగలరు. ఈ డబ్బును పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు చేకులపల్లి, ఖమ్మం, ఆంధ్రప్రదేశ్ వారి పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ఖమ్మంలో మార్చుకొనుటకు వీలుగా డ్రా చేసిన బ్యాంకు డ్రాఫ్టును టెండరుపెడ్యూలుకోసం పంపే దరకాస్తుకు జతపర్చవలెను. ఈ మొత్తం ఎట్టి పరిస్థితిలో తిరిగి యివ్వబడదు. టెండరు పెడ్యూళ్ల కోసం దరకాస్తులు చేరవలసిన ఆఖరు తేది 28—2—1978 టెండరుతోపాటు చెల్లించ వలసిన ధరావతు ఆయా బిడుముల కెదురుగా చూపబడినవి.

(సం) ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, వి.పి.డి.

స్టార్స్ డివిజన్, ఎన్.ఎస్.ఎల్.సి.,

చేకులపల్లి, ఖమ్మంజిల్లా (వి.పి.)

రు. కోటితో ఈ ఏడాది రాష్ట్రంలో పరిశోధన విద్య

పథకం అమలు: మంత్రి శ్రీ పీలంతలి వెల్లడి

గుప్తాజీ ఎస్

మీనా బజార్, బాంబే

వారి కానుక

గొప్ప టెక్స్‌టైల్ ప్రదర్శన

[కొన్ని రోజులు మాత్రమే]

నేడే ప్రారంభం!

ఎస్. డి. హాల్, రాంకోఠి.

బాంబే డయింగ్ — మనర్‌లాల్ — టాటా — గ్వాలియర్ — మోడెర్న్ డెనిమ్స్ — లక్ష్మీ మిల్స్ — ఇండోటెక్స్ — ప్రిన్స్ — బ్రాడ్‌బరీ పినిక్స్ — జాపిటర్ — పారగన్ ఎల్‌పార్ — ఎల్‌ఫిన్‌స్టన్ — ఎన్ యా రాజేస్ — విక్టోరియా — మహారాజా — త్రిపురారి — విమల్ — హోప్‌వెల్ మరియు ఇతర ప్రఖ్యాతి గాంచిన మిల్లుల వస్త్రాలు — మాటింగ్‌లు — పిరిలు — బెడ్‌షీట్లు — పుల్‌కాస్ — రెడీ మేడ్ దుస్తులు ... వగైరా ...

బాంబే డైయింగ్ మిల్స్ బెడ్‌షీట్లు మరియు దిండు గలేబులు అలో దివ్యోత్పత్తులు సమ్మలేవి తక్కువ ధరలకు లభిస్తాయి.

మీ జీవితానికి ఇది ఒక చక్కని అవకాశం!

అర్థులు ఇంత చౌకగా ఇదివరకెన్నడూ లేవు!

నేడే కొని ఆదా చేయండి

	అసలుధర రూ. పై.	నెట్ ధర రూ. పై.
బాంబే డయింగ్ ప్రింటెడ్ పాలియెస్టర్ వర్టింగ్‌లు	19.60	10.50
కింగ్స్ పే పాలిస్టర్ . కే వర్టింగ్‌లు.	27.00	12.50
ప్రిన్స్ మిల్స్ ప్రింటెడ్ పాలిస్టర్ వర్టింగ్‌లు.	29.00	15.00
బాంబే డయింగ్ కాటన్ పాలిస్టర్ వర్టింగ్‌లు.	35.00	18.00
బాంబే డయింగ్ సూపర్‌స్టార్ పాలిస్టర్ వర్టింగ్‌లు.	38.00	22.00
పారగన్ ఎల్‌పార్ కింగ్స్ పాలిస్టర్ వర్టింగ్‌లు.	48.00	25.00
గ్వాలియర్స్ పై—గ్యూన్ టెరికాట్ వర్టింగ్‌లు.	48.40	25.00
బాంబే డయింగ్ కైర్ కాటన్ వర్టింగ్.	9 టు 12	7.50
మనోరమా మిల్స్ పాలిస్టర్ సూటింగ్‌లు.	32.00	20.00
మథురా మిల్స్ పాలిస్టర్ సూటింగ్‌లు.	66.00	28.50
మోడెర్న్ మిల్స్ పాలిస్టర్ సూటింగ్‌లు.	105.00	55.00
స్ట్రైకింగ్ కింగ్స్ పాలిస్టర్ సూటింగ్.	100.00	45.00
పారగన్ ఎల్‌పార్ కింగ్స్ సూటింగ్	110.00	55.00
ఇండో టెక్స్ సూపర్ పాలిస్టర్ సూటింగ్స్	118.00	60.00
బాంబే డయింగ్ పాలిస్టర్ స్కాంట్ పీసెస్.	78.00	39.00
బాంబే డయింగ్ ప్రాన్సి పాలిస్టర్ సూటింగ్	90.00	50.00
బాంబే డయింగ్ క్లాత్ తెల్లని బెడ్‌షీట్లు.	18.00	13.50
బాంబే మిల్స్ క్లాత్ ప్రింటెడ్ బెడ్‌షీట్లు.	19.50	13.90
బాంబే డయింగ్ క్లాత్ ప్రింటెడ్ బెడ్‌షీట్లు.	24.00	18.00
బాంబే డయింగ్ క్లాత్ కింగ్స్ బెడ్‌షీట్లు.	27.00	19.50
బాంబే డయింగ్ క్లాత్ ప్రింటెడ్ పిల్లో	58.00	44.00
బాంబే డయింగ్ తెల్లని పిల్లోస్	44.00	33.00
బాంబే డయింగ్ తెల్లని డబుల్ బీటి	36.00	25.50
బాంబే డయింగ్ 9302 డబుల్ బీటి	44.00	32.00
బాంబే డయింగ్ దిండుగలేబు	4.00	3.10
బాంబే డయింగ్ 525 తిండు గలేబు	11.80	7.90
కింగ్స్ పెరి వాయిల్ పిరలు	58.00	31.50
మనోర్‌లాల్ విజార్ వాయిల్స్ పిరలు.	69.00	35.00
అందమైన వెక్ ఆర్గండా పిరలు	78.00	42.00
వాటి పూర్ ప్లేక్ ప్రింటెడ్ పిరలు	110.00	55.00
అనర్హిన అమెరికన్ కాన్టాట్ ప్రింటెడ్ పిరలు.	150.00	75.00
అనర్హిన గజి సిల్క్ పిరలు.	180.00	90.00
బాంబే డయింగ్ తెల్ల తువాళ్లు.	10.50	6.75
కెంట్స్ ఎక్స్‌పోర్ట్ సర్‌ప్లస్ పర్సులు	22.50	8.50
ప్రాన్సి స్టీల్ టెడ—జిబి బ్యాంటెట్లు.	35.00	18.50

★ అనర్హిన రేట్లు అనగా మిల్లుల గుర్తింపు రిటైల్ ధర అని అర్థము.

మరియు చౌక ధరలకు వివిధ అమ్మకములు.

కొనుటకు ముందు మా ధరలతో పోల్చండి — క్రిందటి సంవత్సరపు ఫుల్స్, మరియు రెడీమేడ్ బట్టలపై 50% నగదు తగ్గింపు.

పెద్ద సైజులలో గల వర్టింగ్ అండ్ సూటింగ్‌లపై 20% నగదు తగ్గింపు.

పాంటీ & పాంటీ బట్టలపై 10% తగ్గింపు.

నూతన స్టెయిన్‌లెస్ స్టీల్ వంటపాత్రలపై 10% తగ్గింపు

వేళలు: ఉ. గం. 10 నుండి మ. 1 & సా. 4 నుండి రా. 8.

ధరల స్థిరీకరణకు మేము బద్ధులై ఉన్నాము.

సేల్స్‌మెన్/బాలికలు కావలెను.

వివరాలతో స్వయంగా వెలు ఉ. 9 గం. మరియు 10 గం.ల మధ్య సంప్రతించండి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెలి నెం : 2281 నుండి 2285 (PBX)

డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ : ఆపరేషన్, విశాఖపట్నం – 2

Tender Notice No. 34/77-78 of DE (O) / Vizag:

(1) కౌంటర్ పాయింట్ సర్—స్టేషన్, విశాఖపట్నం వద్ద గల కొత్త క్వార్టర్ల ముందు భాగం వైపు ప్రహరీ గోడను నిర్మించుటకు సీలు చేసిన టెండరు నిర్లిత షెడ్యూలులో ఈ క్రింది సంతకం దారునికి 10—2—1978వ తేదీ మ. 3 గం.లకు ముందుగా అందుకొన బడునట్లు కోరబడుచున్నవి. వదరు టెండర్లు ఆదే దినమున సా. 4 గం. లకు తెరువ బడును.

(2) పనిమీరు పని విలువ రూ. 48,000 — మరియు చెల్లించ వలసిన ధరావతు సొమ్ము రూ. 1,200 — కాంట్రాక్టు స్వభావం ఎల్. ఎస్.

(3) టెండరు షెడ్యూళ్ళకు గాను వాటి ఖరీదు క్రింద రూ. 15—45నా విశాఖపట్నం నందలి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా ఏదేని షెడ్యూల్ బ్యాంకులో చెల్లించ బడునట్లు డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ఆపరేషన్, విశాఖపట్నం వారి పేరు, డిమాండ్ డ్రాఫ్టు, (తిరిగి ఇమరాదు.) రూపములో చెల్లించి డివిజనల్ ఎలక్ట్రికల్ యింజనీరు, ఆపరేషన్, విశాఖపట్నం వారినుండి తేది 8—2—1978 మ. 3 గం.ల వరకు టెండరు షెడ్యూళ్ళ పొంద వచ్చును. ఏ ఇతర విధములైనటువంటి చెల్లింపు పద్ధతి అంగీకరించ బడదు.

(4) రభాణాలో టెండరు షెడ్యూళ్ళు సక్రమంలో నేరకపోయినా లేదా పోయి పనిని డిపార్టుమెంటు కెట్టి బాధ్యత లేదు.

(5) పరిమితులు మరియు వివరములు టెండరు షెడ్యూలునందు లభించగలవు.

(సం) సి. రవీంద్రనాథ్
డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్,
(ఆపరేషన్) : విశాఖపట్నం.

స్థలం : విశాఖ
తేది : 5—1—1978
Lr No. 100/78-1.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదారులు [రోడ్లు, భవనములు] శాఖ

పేలుడు అమ్మకపు ప్రకటన తేది 22-2-1978

ఆంధ్రప్రదేశ్ పంతొమ్మిదవ్వ వాహనములపై పన్ను వసూలుచేయు పాత్రు 1978—79 సంవత్సరములకు వేలము ద్వారా అమ్మబడును.

1. ఈ క్రింద సూచించిన వివరములు వేలము తేది 1978—79వ సంవత్సరములో మార్చి—4—78 నుండి 31—3—79 వరకు 1851వ సంవత్సరపు భారతీయ వాహనములు [రోడ్డు రవాణా సంస్థ] పన్ను చట్టము మరియు 1864వ సంవత్సరపు పన్ను వసూలు చేయు పద్ధతి [రూలు] ప్రకారం పన్నువసూలు చేయు నిమిత్తం పట్టికలో చూపబడిన వ్యక్తులలో ఆయా తేదీలలో వేలములో అమ్మ బడును. ఈ విషయములో నిబంధనలు ఎగ్జిక్యూటివ్ యింజనీరు, రోడ్డు మరియు భవనముల శాఖ, విజయవాడ—520010, మరియు అసిస్టెంటు యింజనీరు, రహదారులు మరియు భవనముల శాఖ, జగ్గయ్యపేట వారి ఆఫీసు పనివేళలు సమయములో చూడవచ్చును. వేలములో పాల్గొనదలచిన వారు ఎగ్జిక్యూటివ్ యింజనీరు, రోడ్డు భవనములశాఖ డివిజను, విజయవాడ—520010 వారికి రూ.కు రూపాయకు 1000/— లు (ఒక వెయ్యి రూపాయలు) ధరావతు కట్టి అందులో బాటు ఈ దిగువ సూచించిన ప్రకారము స్థిరపర్చిన నిబంధనలు మరియు అవసరమైనవన్ని సర్టిఫికెట్లు, 1977వ సంవత్సరమునకు జారీ చేయబడిన జాబితాలు సమర్పించి అధికారికి లిఖితపూర్వకముగా అధికారికి లిఖితపూర్వకముగా వేలము నిర్వహించు

వ్యవసాయరంగంలో సర్వతోముఖ అభివృద్ధి: ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, జనవరి 22: గడచిన పాలుగు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయరంగంలో సర్వతోముఖాభివృద్ధిని సాధించినదని ముఖ్యమంత్రి జలగం వెంగళరావు తెలిపారు.

వ్యవసాయ, అదితర రంగాలలో సాధించిన అభివృద్ధి ని సమీకరించి రాష్ట్రంలోమొత్తం సాగు లాయక్కి భూమి 197.30 లక్షల హెక్టార్లుకాగా 1975—76 సంవత్సరాంతానికి 42.99 లక్షల హెక్టార్లకు నీటి పారుదల సౌకర్యం కల్పించబడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. వివిధ పథకాల ఆధులు ఫలితంగా ఆహార వ్యవసాయ రంగాలలో బ్రహ్మాండమైన ఫలితాలు కనిపించాయని, దీని వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగు పడిందని శ్రీ వెంగళరావు చెప్పారు.

1975—76 లో 94.27 లక్షల టన్నుల ధాన్యం పండించబడిందని, ఇంత ఎక్కువస్థాయిలో మునుపెన్నడూ వుత్పత్తి జరగలేదని శ్రీ వెంగళరావు చెప్పారు. పప్పు దినుసుల ఉత్పత్తి 1973—74 లో 18.6 లక్షల టన్నులుగా వుండగా 1975—76 లో 22 క్వింటాళ్ళకు పెరిగిందని ఆయన తెలిపారు.

కొబ్బరి టన్నుల మేరకు ధాన్యాల వుత్పత్తి జరగాలనిలక్ష్యాన్ని సాధించేయత్నానికి కొన్నిచోట్ల తుఫాను వల్ల, ఇతర ప్రాంతాలలో దుర్భిక్ష పరిస్థితులవల్ల దెబ్బతగిలినందుకు ముఖ్యమంత్రి విచారాన్ని వ్యక్తం చేశారు. గడచిన రెండు సంవత్సరాలలో 1976—77, 77—78) ప్రకృతి రాష్ట్రంపై చిన్నచూపు చూపిందని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రాజెక్టు వ్యయంలోని పాల అవరకూ పంట కాలువలను తీసుకువెళ్ళడం, రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు బోధించడం మొదలైన కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించిందని ముఖ్యమంత్రి చెప్పారు.

రైతులకు రుణాలు సకాలంలో అందజేయడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకున్నదని 1973—74లో ఇచ్చిన స్వల్ప కాలిక రుణాలు రు. 26.43 కోట్లు కాగా 77—78 లో రూ. 90 కోట్లమేరకు ఈరకం రుణాలు పంపిణీ అయినవాయని ముఖ్యమంత్రి చెప్పారు.

అలాగే దీర్ఘకాలిక రుణాలు 1974—75 లో రూ. 18.66 కోట్లు పంపిణీకాగా 77—78లో రూ. 45 కోట్ల మేరకు ఇచ్చినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. వ్యవసాయంలోపాటు పశుపోషణ, పాడి మత్స్య పరిశ్రమల వంటివాటికి కూడా ప్రభుత్వం ఆత్యంత ప్రాధాన్యం ఇచ్చిందని ముఖ్యమంత్రి చెప్పారు.

అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు, మహబూబ్ నగర్ లలో కరువు బాధిత ప్రాంతాల పథకం క్రింద, మిగిలిన జిల్లాలలో చిన్నరైతుల అభివృద్ధి సంస్థ, మధ్యతరగతి రైతులు, వ్యవసాయ కూలీల పథకం వంటి వాటి క్రింద కార్యక్రమాలు నిర్వహించబడినవాయని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ సంస్థలు ఈ ప్రణాళిక కాలంలో రూ 65 కోట్లు వ్యయపరచాయని, 5 లక్షల మంది చిన్న, సన్నకారు రైతులకు ఈ పథకాల వల్ల మేలు జరిగిందని శ్రీ వెంగళరావుచెప్పారు.

పాడి పరిశ్రమకు కూడా ముఖ్యమైన స్థానం కల్పించబడిందని శ్రీ వెంగళరావు చెప్పారు. 4వ ప్రణాళికాంతంలో విక్రయించబడిన పాలు 544 లక్షల లీటర్లుకాగా, 5వ ప్రణాళిక అంతానికి ఇది 3640 లక్షల లీటర్లుకు పెరిగిందని ముఖ్యమంత్రి తెలిపారు.

1973—74లో సముద్రపు చేపల వుత్పత్తి 0.98 లక్షల టన్నులుగా వున్నదిఇదవ ప్రణాళికాంతానికి 6.36 లక్షల టన్నులకు పెరిగిందని, నదులు, చెరువులు వంటి వాటిలో దొరికే చేపల వుత్పత్తి 73—74 లో 0.89 లక్షల టన్నులుగా వున్నది. 3.76 లక్షల టన్నులకు పెరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఉభయ కాంగ్రెస్‌ల బలాబలాలపై ఇప్పటికీ అయోమయ పరిస్థితి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 22: ఉభయ కాంగ్రెస్ పార్టీలో శాసన సభ్యులు ఇంకా తమ పైపు వస్తారంటే తమ పైపు వస్తారని, వాదప్రతివాదాలు చేసుకుంటూనే వున్నారు. మరో మంత్రి ఆదివారం పదవికి రాజీనామా చేసి, ఇందిరా కాంగ్రెస్‌లో చేరుతారని, ఆ పార్టీ పి. సి. సి. అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి శనివారం చేసిన ప్రకటన రాజకీయ వర్గాలలో సంచలనం కలిగించింది, డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటన పత్రికా విలేకరులకు మంచివిన కల్పించింది.

ప్రత్యర్థివర్గాలలో మరో సభ్యుడు దెబ్బ తీయడానికి, డాక్టర్ చెన్నారెడ్డి ఇటువంటి ఎత్తుగడలు చేయడంలో సిద్ధహస్తులని మంత్రి మండలి సన్నిహిత వర్గాలవారు చెబుతున్నారు. మంత్రులేగాక, సుమారుకొందరు శాసన సభ్యులూతమ పైపు చేరగలరని డాక్టర్ చెన్నారెడ్డి ఆశిస్తున్నారు.

ఇందిరా కాంగ్రెస్‌లో చేరినవారు కనీసం 10 మంది శాసన సభ్యులైనా తిరిగి మాతృసంస్థ అయిన కాంగ్రెస్‌లోకి రాగలరని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ధీమాతో వున్నారు.

7 రోజుల క్రితం కాంగ్రెస్ నుండి జనతాలో ప్రవేశించిన శాసన సభ్యుడు శ్రీ దాసరి ప్రకాశం శనివారం మళ్ళీ ఇందిరా కాంగ్రెస్‌లో చేరారు. శ్రీమతి గాంధీ నాయకత్వంలోని పీడిత, దళిత వర్గాలకు సంక్షేమం కలుగగలదని భావించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. జనతాపార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయడమేగాక, శాసన సభ్యత్వానికి పెట్టుకున్న దరఖాస్తును ఉపరతుగా రద్దు చేసుకుంటున్నట్లు శ్రీ ప్రకాశం ప్రకటించారు.

మార్కాపురం శాసన సభ్యుడు శ్రీ నాసర్ బేగ్ తాము ఢిల్లీ సమ్మేళనం జరిగినప్పుడే ఇందిరా కాంగ్రెస్‌లో చేరామని తెలియజేశారు. కొంతమంది తాము ఏ పార్టీలో వున్నదీ తెలియజేయవలసిందని ఉత్తరాలు వ్రాసు న్నందున, శ్రీ బేగ్ తాము ఎప్పుడో ఇందిరా కాంగ్రెసులో చేరినట్లు ప్రకటించారు.

రాష్ట్ర కాంగ్రెస్, పి. సి. సి. లో శాసన సభ ఎన్నికల్లో చేసుకున్న సర్దుబాట్లలో మార్కాపురం స్థానం కమ్యూనిస్టు పార్టీకి కేటాయించారు. ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థిగా తాము తుపారి దర్శి నియోజక వర్గంనుండి పోటీ చేయనున్నట్లు శ్రీ నాసర్‌బేగ్ తెలియజేశారు. దర్శి నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి, శ్రీ నాసర్‌బేగ్ సోదరుడు శ్రీ గఫూర్‌బేగ్ పి. సి. సి. కి దరఖాస్తు పెట్టుకున్నారు.

శాసనసభలో మాజీ సభ్యుడు శ్రీ ఎన్. వి. గంగరాజు విశాఖజిల్లా, గజపతి నగరం శాసన సభ స్థానాన్ని జనతాపార్టీ అభ్యర్థిత్వానికి దరఖాస్తుచేసి, శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆధ్యక్షతన గల కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించడంపట్ల నిరసన తెలియజేస్తూ విశాఖజిల్లా జనతాపార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ బలివాడ కూర్మారావు, శ్రీ గండి గాంధి నాయుడు ఇక్కడ ఒక ప్రకటన చేశారు.

ఇప్పుడు రాజధానిలో ఉభయ కాంగ్రెస్‌లు వారు తాము తిరిగే వాహనాలకు అగిలించిన జండాలు తీరులకు అయోమయం కలిగిస్తున్నాయి. ఉభయ కాంగ్రెస్‌లు ఒకే కండా పెట్టుకోవడంలో, వాటిలోవున్న నాయకులను చూస్తేగాని, అది కాంగ్రెస్‌కు చందినదీ, ఇందిరా కాంగ్రెస్‌కు చందినదీ నిర్ధారించడం కష్టమవుతోంది.

మంచు వల్ల విమానాల రాక పోకలకు అంతరాయం

న్యూఢిల్లీ, జనవరి 22: ఇక్కడి విమానాశ్రయంపై మంచుదట్టంగా పట్టినందున విమానాల రాకపోకలు ఆలస్యమైనాయి.

ఇక్కడ దిగవలసిన విమానాలను యితర విమానాశ్రయాలకు మళ్ళించారు. బొంబాయి నుండి వచ్చిన విమానము దిగకుండా తిరిగి బొంబాయికే వెళ్ళిపోయింది. మద్రాసు నుండి వచ్చిన విమానము అగర్ వూర్‌కు మళ్ళించారు. కలకత్తా నుండి బయలుదేరిన విమానము లక్నోలో దిగింది.

ఉదయం 11—30 గంటలవరకు యిక్కడకు వచ్చే విమానాలేవీ దిగ లేదు. ఇక్కడి నుండి బయలుదేరే విమానాలు 30 నిముషాలు మొదలు 2 గంటలు ఆలస్యంగా బయలుదేరాయి.

పాకిస్తాన్‌లో స్వీస్ దంపతుల గల్లంతు

ఇస్లామాబాద్, జనవరి 22: ఉత్తర పాకిస్తాన్‌లో పర్యటిస్తుండిన స్వీస్ యువదంపతుల జాడ తెలియడం లేదు. వీరు గత అక్టోబర్ నుండి కనిపించడం లేదట.

ఇందిరా కాంగ్రెస్ బలం: చెన్నారెడ్డికి రోశయ్య సవాల్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 22: తమ పక్షాన 60 మంది శాసన సభ్యులు వున్నారని, ఇందిరా కాంగ్రెస్ పి.సి.సి. అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి చేసిన ప్రకటనను, ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రోశయ్య నేడక్కడ సవాల్ చేశారు

డాక్టర్ చెన్నారెడ్డి తమ పార్టీలో వున్నట్లు చెప్పే శాసన సభ్యుల జాబితాను ప్రకటించాలని ఆయన కోరారు. ఇందిరా కాంగ్రెస్ కార్యకర్తలలో ప్రజలిచ్చిన నైరాశ్యాన్ని, నిస్పృహను కప్పిపుచ్చడానికి డాక్టర్ చెన్నారెడ్డి ఇటువంటి ప్రకటనలు చేశారని శ్రీ రోశయ్య ఆరోపించారు.

శ్రీ వెంగళరావు మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని డాక్టర్ చెన్నారెడ్డి చేసిన ప్రకటన పాత పాటేనని శ్రీ రోశయ్య అభివర్ణించారు.

ఇందిరా కాంగ్రెస్‌లో చేరిన శాసన సభ్యుల సంఖ్య తక్కువగా వుందని, అందులో చేరిన వారు చాలమంది తిరిగి మాతృసంస్థకు వచ్చే సూచనలు ఉన్నాయని శ్రీ రోశయ్య వివరించారు. ఇందిరా కాంగ్రెస్ బలం లేకుండా, బలం వుందని చెప్పుకోవడం హాస్యాస్పదంగా వుందని శ్రీ రోశయ్య విమర్శించారు.

ఆవూదూడా తగాదా సోల్జన్ ముందు బిడ్డ తగాదావంటిదే

న్యూఢిల్లీ, జనవరి 22: 'ఆవూదూడా గురించి ఇరువక్షాల కాంగ్రెస్ మాదంటే మాదంటున్నారు. ఈ తగాదా ఎలా ఉందంటే పూర్వం ఇద్దరాడవాళ్ళు ఒక బిడ్డను సోల్జన్ రాజా ముందు పెట్టి ఈ బిడ్డ ఎవరిదో నిర్ణయించమన్నారుట. ఆ ఉంటే తగాదా అన్నారు శ్రీ పీదార్థ శంకర్ జే, ఎన్నికల వ్రధానాధికారి కారి శ్రీ ఎస్. ఎల్. షకేధర్ ముందు.

దీనిపై శ్రీ శంకర్ ఘోష్ వివరితంగా వ్యాఖ్యానిస్తూ భారత జాతీయ కాంగ్రెసకు ఇవ్వడం కంటె ఏక పేపికి చంపేస్తే మంచిదని శ్రీమతి గాంధివర్గం పట్టుబడితే, అంత ఆమోయిత్యానికి ఒడిగట్టకుండా మా బిడ్డను మా కిచ్చేయండని కప్పుతల్లి వారిస్తోందన్నారు.

ఎన్నికలు ముంచుకొస్తున్నాయని, తీపిలు ప్రకటించడం జరిగిందని, హామీలేమన్న దాలు చెయ్యడానికి పెట్టెము చాలదని, ఎన్నికల కమిషనర్ నిర్ణయాన్ని ఎంత త్వరగా ప్రకటిస్తే అంత మంచిదని శ్రీ రే కోరారు.

రాగమాధురి లలిత సంగీత కార్యక్రమం

హైదరాబాదు, జనవరి 22: సీండికేటు బాంకు ఉద్యోగులు నెలకొల్పిన రాగమాధురి కల్చరల్ ఆసోసియేషన్ వారు తమ తొలిబాగు కగ ఈ రోజు ఉదయం రవీంద్ర భారతిలో లలిత సంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ సిపీ కవి డాక్టర్ సి. నారాయణరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

సుప్రసిద్ధ కళాకారుడు డాక్టర్ కె. విశ్వనందమూర్తి ధ్వన్యనుకరణ ఈ కార్యక్రమంలోని ప్రత్యేక ఆకర్షణ.

సీండికేటు బాంకు ఉద్యోగులైన శ్రీయుతులు కె. దుర్గాప్రసాదరావు,ఎన్. శ్రీనివాసులు ఏ. వి. పుల్లారావు, వి. జి. ఎస్. డి. ప్రసాద రావు,రమురాం, కె. మోహన్, శ్రీమతి ప్రేమా ధ్వనరాజు,కుమారి కుసుమా కామత్, కుమారి పుష్పనాయకులు, అతిథులు విజయలక్ష్మి, ఉమామాస్త్రీ హైదరాబాదు ఫిల్మ్ టాలెంట్ గిల్డ్ వారి ఆర్కెస్ట్రా సహకారంతో తెలుగు హిందీ సినిమాలోని కొన్ని పాటలను శాస్త్రీయంగా పాడి వినిపించారు.

శ్రీ ఏ. వెన్నపేకేవులు సితార్, శ్రీమతి శారదా దేవి వీణ వాయించారు.

తొలుత సంఘకార్యదర్శి శ్రీ కె. దుర్గా ప్రసాదరావు నివేదిక చదివారు. బాంకు డెప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ వి. ఎస్. వర్మాల్ తమ శుభా కాంక్షలను తెలియజేశారు. శ్రీ శాంతిప్రసాద్ వందన సమర్పణ కావించారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు — చలిపిల్లవాడు- మద్రాస్35, చిత్రాక్షి, మీనా. మేజిక్‌లువు- జనంత్. నాయుడుబావ- శాంతి, పాలధారా. సతీసావిత్రి సుభాష్, రాజేశ్వర్, సర్కస్. యువకోళ- వెంకటేశ్, అలంకార్. మొటలోడు- మద్రాస్70, దేవతల రా దీవించండి- దీపక్. ఇంద్రదనుస్సు — పంగంరీగల్,ఆజంతా.చిల్లరకొట్టువిత్తెమ్మ — కమల్, అప్పుల ఆమరదీపం— విజయలక్ష్మి, నోబుల్, అమర్. కైదీ కాలిదాసు— బాల జి. ఆత్మీయుడు— పెళిక్ట్.ఆదవిరాముడు— జగతి. పాండురంగ మహాత్మ్యం— శారద, మనుమలు లేని దొంగలు సాగర్.

హిందీ — చల్ పుర్జా— రామకృష్ణ70 కామ్, అలక్ష, ప్రకాశ్, శోభన. దుల్హన్‌వహా భోఫియామేరాభాయి — రాజకృష్ణ 35. న్యాసి— శ్రీకాయి. పహిలీ—పాలమ్. జాన జాన— సుధా. స్వామి— రవాత్‌మహల్. కింగ్ కాంగ్— ఆశోక్.హీర్‌రాంజా— మహేశ్. పర్వరిష్— విక్రాంతి,మినర్వా.ఆనంద్‌ఆశ్రమ్— నవ్ రంగ్. దువియారి— దిల్‌షాద్. పక్— లత టిపోరి. ఫకీరా— అమ్జద్. హమ్‌కిసీసే కమ్‌నహీ— రాయల్. వచ్చాజాటా— క్రిం లాండ్. మరువుంద— స్కైలైన్.ఆమర్‌ఆకర్ ఆంతోని — ప్రకాష్, యాకుత్, కైలాష్ మజ్జు— కల్పన.

ఇంగ్లీషు — దిలీప్ ఆమెరికన్ హీరో— లైటిహౌస్. దట్‌మాన్ ఫ్రమ్ ఫ్రస్టేట్‌ఫీల్డ్— లిబర్టీ. కాలెరెట్ — క్రిసెంట్ 35. ఎట్ ట్యూడ్ జీరో— స్టార్లా. క్రియేటర్స్ ది వర్ల్డ్ ఫర్ గట్— సంగీత్.

ఉదయం సినిమాలు

తెలుగు శ్రీవెంకటేశ్వరా— మీనా.భువన సుందరి కథ— శాంతి. కైదీ కన్నయ్య— దీపక్ మహానుభావుడు— సాగర్. దేవదాసు— లిబర్టీ. జీవితరంగం— సంగం. అగ్గి వీరుడు— జనతా. భద్రకాళి— రమణి మహల్. దేవతల రాదీవించండి— పారడైజ్. శకుంతల— వెంకటేశ్. దెబ్బకుతాడొంగల మహారాజా— కమల్. కథనాయకుని కథ— సుదర్శన్35. ఆరాధన— సుదర్శన్ 70. విచిత్రదాంపత్యం— రాజేశ్వర్. మహామంత్రి తిమ్మరుసు— విజయలక్ష్మి. నెనూ మనిషినే— కల్పన.

హిందీ — సిద్ధికై సాయిబాబా— రాయల్. ఎరవుండిది పర్‌ఫెక్ట్— లత.ప్రియతమ— ఆశోక్ హాల్‌పన్‌మంబుల —దిల్‌షాద్. మహిరుస్తుం— పాత్రిస్. మెహబూబా— విక్రాంతి. ఆమానుష్— అమ్జద్. కాగజ్‌కీ నావ్—నటరాజ. బాలా మురారి హీరో బనేనా— సన్‌రంగ్.

ఇంగ్లీషు — టేక్ లవ్ హేజిగాన్ — స్కైలైన్. నాట్ పెయిర్— లైటిహౌస్.

మళయాళం:—స్వప్నదానం— శ్రీనివాస35

రాజధాని వార్తలు

రాష్ట్రప్రభుత్వ ముద్రణాలయ సిబ్బంది కోరికలు

వేతనాల సంఘం సిఫారసులకు అనుగుణంగా ఈ నెలలో ప్రకటిస్తుందని, అందులో ముద్రణాలయ శాఖ సాంకేతిక శాఖలుగా గుర్తింపునకు రాలేదని, ముద్రణాలయ శాఖను గూడా మధ్యంతర నివేదికలో చేర్చవలసిందిగా కోరుతూ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. సత్యనారాయణ ఒక ప్రకటన చేశారు.

భారతీయ వైద్య అభివృద్ధి సంస్థ

డా. వి. సంపత్ కుమార్ ఆచార్య ఆధ్యక్షతను ఇటీవల భారతీయ వైద్య అభివృద్ధి సంస్థ అవ్వవు వార్షికోత్సవం జరిగింది. 'సియానతి సంయుక్త సంపాదకుడు శ్రీమహమ్మద్‌హుస్సేన్ కన్వీనర్‌పనకు ప్రారంభోత్సవం చేశారు. డిప్యూటీస్పీకర్ శ్రీ సైయిద్ రహమత్ అలీ హెర్బల్ ప్రదర్శన తెరచారు. ప్రభుత్వ యూనాని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. బహరుల్ హుస్సేన్, ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజీవరావు ముఖ్య అతిథులుగా వచ్చారు. 80 సంవత్సరాలనుండి నిస్వార్థ వైద్య సేవకు జీవితం అంకితం చేసిన హకీం సయ్యద్ యూసుఫ్ రజ్వీ సేవను కొనియాడారు. సర్వశ్రీ డా. సత్యనారాయణస్వామి, ఆర్. ఎం. ఒ. ఎల్. ఎస్. గుప్తా, వి. ఎల్. ఖాన్, యూసుఫ్ నాదమీ ఉస్మాన్ శైరా, ఎస్. గౌసుద్దీన్, జ హానంది, శ్రీమతి రెహానాసుల్తానా, శాసన మండలి సభ్యులు హాపీజ్ అబూయూసుఫ్ ప్రసంగించారు. డా. ఎం. వి. రూపాన్ నివేదిక చదివారు. మీర్జా మహమ్మద్ దగీరంజా సభ్యులకు స్వాగతం పలికారు. హకీం భారతి టబ్బు సంపాదకులు సర్యుద్ అలీ రజ్వీ కార్యక్రమం జరిపారు. రహిమానామా తెలంగాణా సంపాదకులు డా. యూసుఫ్ నదీం వందన సమర్పణ చేశారు.

రాష్ట్ర షెడ్యూలుకులాల సిబ్బంది సంక్షేమ సంఘం

ఇటీవల రాష్ట్ర—షెడ్యూలు కులాల సిబ్బంది శ్రీ బి. నాగేశ్వరరావు అధ్యక్షతను సమావేశమైంది. ముఖ్య అతిథిగా ఎం. పి. శ్రీ కె. కృష్ణ మూర్తి వచ్చారు. సిబ్బంది సంక్షేమ తాత్కాలిక సంఘం ఏర్పాటయింది. అధ్యక్షులు (శ్రీ పి. సైదులు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు బి. వెంకటరావు, కె. అర్జున ప్రధాన కార్యదర్శి: (శ్రీ జె. సూర్యనారాయణ మూర్తి సంయుక్త కార్యదర్శులు: శ్రీయుతులు పి. సుబ్రహ్మణ్య, పి. సూర్యప్రకాశ్, కోశాధికారి, : శ్రీ ఎన్. గంగయ్య.

క్షీరసాగరం యాదవ సంఘం

కందికల్ బోయి గూడా క్షీర సాగర యాదవ సంఘం సర్వసభ్య సమావేశంలో ఈ క్రింది వారు కార్యవర్గ సభ్యులుగా నిర్ణయించారు. అధ్యక్షులు: శ్రీ పి. అంజయ్య యాదవ్ సలహాదారులు : శ్రీ పిల్లల్ యాదవ్ శ్రీ యాదగిరి యాదవ్, సహాయ కార్యదర్శులు శ్రీయుతులు టి. శ్రీరాములు యాదవ్, బి. దశరథయాదవ్. కోశాధికారి: శ్రీ జిల్లెంగం యాదవ్.

యు.ఎల్.జి.పి.సి. సిబ్బంది యూనియన్

యుటిలిటీ తళ్ళ వస్త్రుల ఉత్పత్తి కేంద్ర సిబ్బంది యూనియన్ సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది ఈ క్రింది వారిని నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొడం జరిగింది. సలహాదారులు: శ్రీ మహమ్మద్ గవుస్ అధ్యక్షులు : శ్రీ మహమ్మద్ అలీ, ఉపాధ్యక్షులు : శ్రీ డి. బాబూరావు, ప్రధానకార్యదర్శి:శ్రీవి.ఆయన్సింహ, సంయుక్త కా!! : శ్రీ ఎం. రాజలింగం, నిర్వాణ కార్యదర్శి : శ్రీ జి. పాపయ్య కోశాధికారి : శ్రీ ఎస్. గంగయ్య.

అసంతృప్తికరమైన పారిశ్రామికపరిస్థితి

బరోడా, జనవరి 22 విద్యుచ్ఛక్తికొరత ఎనుపతి సరుకుల ఉత్పత్తి లో లోటు, కుంటిగా నడచే పారిశ్రామిక సంస్థలు — వీటివల్ల దేశంలోని పరిశ్రమల స్థితి అసంతృప్తి కరంగా ఉందని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ ఇక్కడ గుజరాత్ మిల్స్ పరిశ్రమల సమాఖ్య 59వ వార్షికోత్సవాల్లో ప్రసంగిస్తూ చెప్పారు.

ప్రయివేటీ సెక్టార్ ఇదివరకటి మాదిరి పబ్లిక్ ఆర్థిక సహాయ సంస్థల మీద ఆధారపడటం ఇకముందు జరగదని, కొత్త పారిశ్రామిక విధానం భిన్నతరహా పరిశ్రమలకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వ ందని, పారిశ్రామిక కార్యకలాపాల్లో గుజరాత్ దేశంలో మూడో ఇక్కడే ఎక్కువ అని ఆయన అన్నారు.

వెనుకబడిన తరగతుల కమిషన్‌కు ఏడుగురు సభ్యులు

బెంగుళూరు, జనవరి 22 : వెనుకబడిన తరగతుల ప్రజలకు జాతీయ స్థాయిలో మరో కమిషన్‌ను నియమించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని దేశీయాంగమంత్రి శ్రీ చరణ్‌సింగ్ నేడిక్కడ తెల్పడించారు.

ఈ కమిషన్‌కు ఏడుగురు సభ్యులను యీవారికి ఎంపిక చేయడం జరిగిందని, నలుగురు సభ్యులను కూడా యీ సంఘంలో తీసుకుంటారని, వీరిని సభ్యులుగా పేర్కొంటూ దాదాపుగా ఖరారైనట్లేనని ఆయన విలేకరుల సమావేశంలో చెప్పారు.

ఇదివరకు రాష్ట్రంగా మరో రు. 5.58 లక్షలు కూడా మంజూరైంది. అన్నిరకాల పథకాలలో కొన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి కూడా అనుమతించడమైంది. ఈ విధంగా ఒక లక్షకా ప్రకటనలో గణనీయంగా పెంచడమైంది.

ఉప్పు మళ్లకు 3.44 లక్షల ఉచిత సహాయం

న్యూఢిల్లీ, జనవరి 22 : ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో ఉప్పు డెబ్బకు గురైన ఉప్పుమళ్ళ వారికి ఉచితంగా రు.3.44 లక్షలను కేంద్ర పరిశ్రమలశాఖ మంజూరు చేసింది.

ఇదివరకు రుణంగా మరో రు. 5.58 లక్షలు కూడా మంజూరైంది. అప్పుమళ్ళ ప్రాంతాలలో కొన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి కూడా అనుమతించడమైంది. ఈ విధంగా ఒక లక్షకా ప్రకటనలో గణనీయంగా పెంచడమైంది.

కొత్త ఆర్థిక సాంఘిక వ్యవస్థ ఏర్పాటుకు జనతా వాగ్దానం: తీర్మానం ఏకగ్రీవామోదం

బెంగుళూరు, జనవరి 22: నిరంకుశత్వాన్ని తుదముట్టించి, నూతన ఆర్థిక సామాజిక వ్యవస్థ నెలకొల్పడానికి 5 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఏప్రిలలో జరుగనున్న శాసనసభ ఎన్నికలలో జనతాపార్టీని గెలిపించవలసిందిగా ప్రజలకు పార్టీ జాతీయ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

నూతన సామాజిక వ్యవస్థలో పేదలు, దళిత వర్గాలు, నిరుద్యోగులు, విలువలిడలేని వారు, అల్ప సంఖ్యాకుల జీవితంలో గణనీయమైన మార్పు రాగలదు. వారి గౌరవం పెరగగలదు అని జాతీయవర్గం ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానం పేర్కొన్నది.

ప్రజల జీవన పరిస్థితి మెరుగు పరచేందుకు, గ్రామీణులకు కొత్త ఉద్యమం ద్వారా పరికొత్త జీవనం ప్రసాదించేందుకు ఉద్దేశించిన స్వల్పకాలిక, దీర్ఘకాలిక చర్యలు ఈ ఆదుదు పుటల తీర్మానంలో వివరించబడింది. పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ తీర్మానాన్ని విలేకరులకు చదివి వినిపించాడు.

పదేళ్లలో నిరుద్యోగ నిర్మూలనను, ఇతర ఆర్థిక,సామాజిక ఆకాంక్షలు తొలగించుకు చర్యలు ఆయుధ జరపగలమని కార్యవర్గం ఈ నిర్ణయాన్ని పునరుద్ఘాటించింది. వచ్చే 15 సంవత్సరాలలో పాగుక్రింద ఉన్న భూమిని లన్నింటికీ నీటి పారుదల సౌకర్యం కల్పించగలమని ఈ తీర్మానం పేర్కొన్నది. రైతుకు కొత్త జీవనం ప్రసాదించగలమని హామీఇచ్చింది.

మూనెండ్లలో భూ సంస్కరణలను గట్టిగా అమలు పరుస్తామని నాగ్రహం చేసింది. గ్రామీణ ప్రాంతాలలో చిన్న, కుటీర పరిశ్రమలను వెలకొల్పి లక్షలది ప్రజలకు పని కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలలో వ్యత్యాసాన్ని తగ్గించి, పేదల జీవన ప్రమాణం పెంచగలమని తెలియచేసింది. ఇందువల్ల సంపద పల్లెనుంచి పట్టణాలకు తరలిపోకుండ అరికట్టబడుతుందని పేర్కొన్నది.

ధరల పెరుగుదల పార్టీ నాయకులదృష్టిని ఆకర్షించింది. ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ధరల పెరుగుదల 12 శాతంనుంచి 4 శాతానికి తగ్గిందని, ఇది ఇంకా తగ్గగలదని వివరించింది.

గాంధీయ సిద్ధాంతాల ప్రాతిపదికన శాసకీయ, ఆర్థిక అధికారాలను వికేంద్రీకరించగలదని లోక్‌సభ ఎన్నికలు సమయంలో పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన వాగ్దానాన్ని పునరుద్ఘాటించింది.

ఎరువుల ధరలు రెండుసార్లు తగ్గించబడ్డాయి. కొన్ని జనతా ప్రభుత్వాలు రాష్ట్రాలలో ఆర్థికంగా గిట్టుబాటుకాని చిన్న కమతాలమీద శిస్తులు రద్దు చేశాయి. ఇతర రాష్ట్రాలలో ఇందుకు త్వరలో చర్యలు తీసుకుంటారు.(గ్రామీణాభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లో రు. 89 కోటు కేటాయించబడింది.

రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సమారు అంతే మొత్తాని ఆదనంగ కేటాయించారు. జనీస బోజను 8.33 శాతాన్ని పునరుద్ధరించింది అనితీర్మానంలోకార్యవర్గం వివరించింది.

పేలే శవాలు! బిటన్‌లో సరికొత్త సమస్య

లండన్, జనవరి 22: వైజ్ఞానికశాస్త్రం ఇంత పురోగమించిన తరుణంలో ఇక్కడ శవదహనం పెద్ద సమస్యగాను, ప్రమాదకరమైన పనిగా మారాల్సింది.

1976 లో ఒకాయన చనిపోయాడు. బ్రతికున్న రోజుల్లో వైద్యులు పెర్క్యూరీ క్లోరైడ్ బ్యాటరీలతో పనిచేసే ఒక పరికరం సహాయంతో ఆయన గుండెను ఆడించారు.తుదకన్నా దహనం చేస్తూవుండగా ఆ బ్యాటరీలు దాన్నుంచి పేలి అంత్యక్రియలు జరిపేగాడి పెంకులు చెదిపోయాయి.

ఇట్లాంటి పేలుడులు సంభవిస్తే దాని వల్ల ప్రమాదం కొండొకచో ప్రాణస్పర్శం కూడా సంభవించవచ్చునని ఒకానొక బ్రిటిష్ వైద్య పత్రిక సంపాదకీయంలో వ్రాసింది. ఇట్లాంటి పేలుడువల్ల వివ పూరితమైన వాయువులు వెలువడే ప్రమాదం కూడా వుందని ఈ పత్రిక వ్రాసింది.

ఇప్పుడు ఇంకు బ్యాటరీలతో పని చేసే గుండెలతో ఇంత తంటా వస్తుంటే విద్యుత్తు బ్యాటరీలతో గుండెను పని చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, త్వరలోనే వీటిని ప్రవేశపెట్టడం జరుగనున్నదని, ఈ లిథియం బ్యాటరీలు మరింత పేలుతాయని ఈ పత్రిక వ్రాసింది. చాల విష పూరితమైన వుట్టోనియంతో గుండెను నడిపే పద్ధతులను పని చేయించడానికి కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది మరింత ప్రమాదకరమని ఈ పత్రిక పేర్కొన్నది.

శ్మశానాలలో అంత్యక్రియలు జరిగేటప్పుడు డాక్టర్లు ఒక పొరన్ని పూర్తి చేయవలసి వుంటుంది. ఇందులో మృతుడికి గుండె ఆడించే పద్ధతంవుందా? వుంటే దాన్ని తీసేశారా? అనే రెండు ప్రశ్నలను చేర్చాలని అంత్యక్రియల వ్యవహారాల అధికారుల సమాఖ్యవారు కోరుతున్నారు.

గుండెల సంగతి అలా వుంచి అంత్యక్రియలలో

నలుపు తెలుపుచేయగల నాధుడు శ్రీనాధు డొక్కడే

కాంగ్రెసు పార్టీ టిక్కెట్లకై 1924 దరఖాస్తులు

హైదరాబాదు, జనవరి 22: కాంగ్రెసు (బ్రహ్మానందరెడ్డి వర్గం) పార్టీటిక్కెట్లు కోరుతూ 1924 అభ్యర్థులు తమ దరఖాస్తు పారములు పంపారని పి.పి.సి. ప్రధానకార్యదర్శి శ్రీ కె. రోశయ్య నేడిక్కడ చెప్పారు. వారిలో 150మంది ప్రస్తుత సభ్యులుఅని ఆయన సమాచార్‌కు చెప్పారు. పలువురు అభ్యర్థులు ఒకటికిమించి దరఖాస్తు పారాలు పంపారని ఆయన చెప్పారు.

జిల్లాల వారీగా అప్లికేషన్లు పంపినవారి జాబితా ఈ క్రింది విధంగా వున్నాయి. శ్రీకాకుళం—112, విశాఖపట్టణం 104, తూర్పు గోదావరి—126, పశ్చిమ గోదవరి 107, కృష్ణా—104, గుంటూరు—143, ప్రకాశం—88, నెల్లూరు—71, చిత్తూరు—83, కడప—91, అనంతపూర్—86, కర్నూలు—93, మహబూబ్ నగర్ —87, హైదరాబాదు—193, మెదక్—64 నిజామాబాద్—72 ఆదిలాబాదు—51, కరీంనగర్—61, వరంగల్—73, ఖమ్మం—53, నల్గొండ—62

ఇందిరా కాంగ్రెస్ సీట్లు: గుంటూరు సభ విజ్ఞాపన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 22 : హరిజన, బలహీన, అల్పసంఖ్యక వర్గాలకు కాబోయే సభ ఎన్నికల్లో 60 శాతం స్థానాలు కేటాయించవలసిందిగా విన్న రాత్రి గుంటూరులో జరిగిన సమావేశంలో ఇందిరా కాంగ్రెస్‌కు విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు. సమావేశానికి హరిజన ట్రేడ్ యూనియన్ నాయకుడు పి. కె. వి. వింతయ్య అధ్యక్షత వహించారు.

కార్మిక నాయకుడు శ్రీ జొన్నలగడ్డ తోట నేడిక్కడ ఈ నియంత్రణకటినస్తూ ఇందిరాగాంధి శాంతియుత విప్లవానికిపిలుపు నిస్తూ ఆ సమావేశం తీర్మానించిందని తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో 8 అసెంబ్లీ సీట్లకు డి. ఎం. కె. పోటీ

తిరుపతి, జనవరి 22 : రానున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో 'బి' తరగతి నియోజక వర్గాలలో డి. ఎం. కె. పార్టీ తరపున పోటీచేసే అభ్యర్థుల జాబితాను తయారు చేయడానికి శిక్షణ జరిగినది. డి. ఎం. కె. సదస్సు నిర్ణయించింది. చిత్తూరు, పుత్తూరు, సత్యవేడు. నగిరి, నెల్లూరు, విజయవాడ, తిరుపతి, సూళ్ళూరుపేట నియోజక వర్గాలలో డి. ఎం. కె. పార్టీ పోటీచేస్తుంది. ఎన్నికల వ్యవహారాలను నిర్వహించేందుకు శ్రీ ఆర్. సి. నందగోపాల్ అధ్యక్షునిగా 9 మంది సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటయింది.

రు. 78 కోట్ల రద్దయిన నోట్ల అప్పగింత

బొంబాయి, జనవరి 22: రిజర్వు బాంకు, స్టేట్‌బాంకు, ఇతర గుర్తింపుపొందిన బాంకులకు శనివారం సాయంత్రానికి దేశవ్యాప్తంగా రూ. 78.14 కోట్ల మేరకు చెలామణిరద్దయిన పెద్ద నోట్లు అప్పగించబడ్డాయి.

శుక్రవారం సాయంత్రానికి కేవలం రు. 22 కోట్ల మేరకు మాత్రమే బాంకులకు అప్పగించబడ్డాయి. దేశంలో వివిధ బాంకులనుంచి నేడు రిజర్వు బాంకుకు కొత్తగా సమాచారం అందడంతో ఈ మొత్తం ఒక్కసారిగా ఈ రోజు పెరిగింది. ప్రజలనుంచి అందిన దిక్కులేని వివరాలు నేటిసాయంత్రానికి రిజర్వుబాంకుకు పూర్తిగా తెలియదు.

రు. 56 లక్షల వజ్రాలు స్వాధీనం

బొంబాయి, జనవరి 22: సుమారు రూ. 56 లక్షల విలువ చేసే సానబట్టని వజ్రాలను శాంతక్రాంతి విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు శుక్రవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎడాది అంత పెద్ద ఎత్తున వజ్రాలు స్వాధీనం చేసుకోవడం ఇదే ప్రథమం ఈ సందర్భంగా బెల్జియం ఎయిర్‌లైన్ విమానంలో శాంతక్రాంతిలో దిగిన ఒక విదేశీయుని అధికారులు ప్రశ్నిస్తున్నారు.

ఆలూరు సమితిలో అభివృద్ధి కార్యక్రమాలు

ఆదోని, జనవరి 22: 1977–78 సంవత్సరాలలో ఆలూరు సమితిలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి రు. 196 వేలు కే ఆమోదించట్లు ఆలూరు బి. డి. ఒ. శ్రీ పి. రామిరెడ్డి, సమితి సర్వసభ్య సమావేశంలో తెలిపారు.

సమితి ప్రాంతంలోని 11 పాటశాల భవనాల మరమ్మత్తులకు రు. 59.500లు ఖర్చు చేసినట్లు, మిగిలిన పాటశాలల మరమ్మత్తులకు విద్యాశాఖ గ్రాంటు క్రింద కేటాయించబడిన రు. 49.500లు వ్యయం కాగలవని ఆయన వివరించారు. రోడ్లమరమ్మత్తులకు రు. 50.744లు, వంతెనల మరమ్మత్తులకు రు. 21.236లు, వ్యయం అయినట్లు తెలియ జేశారు. మిగతా కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయుటానికి చర్యలుతీసుకుంటున్నట్లుఆయన సభ్యులకు తెలిపారు.

కోర్టు డిక్రీ ద్వారా దంపతుల మధ్య సామరస్య పునరుద్ధరణ సాధ్యంకాదు

మద్రాసు, జనవరి 22: దంపతులమధ్య సామరస్యం లేనప్పుడు కోర్టు డిక్రీ ద్వారా బలవంతంగా వారి దాంపత్య జీవితం పునరుద్ధరణ ప్రయత్నం అసలు సమస్యకు పరిష్కారంకాదు అని మద్రాసు హైకోర్టు భర్త పెట్టుకున్న అప్పీలును త్రోసివేస్తూ తీర్పు చెప్పింది. పెరంబూరు మజిస్ట్రేట సమానం, అవగాహనలతో దంపతులిద్దరు తమ వివాదాన్ని పరిష్కరించుకోవడమే ఉత్తమమని హైకోర్టు సలహా ఇచ్చింది.

ఈ అప్పీలు దాఖలు చేసిన వ్యక్తి మధురై జిల్లాలో ఒక తాలూకా ఆఫీసులో గుమాస్తాగా పనిచేస్తున్నారు. తనకు వివాహం జరిగినప్పుడు తన భార్యను ఉద్యోగం మానిపించి తను పని చేస్తున్న చోటికి పంపుతామని అత్తమామలు వాగ్దానం చేశారని, అయితే వారు ఆ వాగ్దానం నెరవేర్చి భార్య ప్రతివాదం.

భర్తకు, ఆమె (అంటే భార్య పని చేస్తున్న జిల్లాకు బదిలీ అయింది. అయినా భార్య తనతో వచ్చి ఉండడానికి నిరాకరించింది. తనతో దాంపత్య జీవితం గడిపేట్లు తన భార్యను ఆదేశించాలని కోరుతూ మధురై ఆదనల్ సబార్డినేటు కోర్టులో భర్త దావా దాఖలు చేశారు. భార్య భర్తతో కాపురం చెయ్యవలసిందే నంటూ సబార్డినేట్ జడ్జి తీర్పుచెప్పారు. దీనిపై భార్య జిల్లా జడ్జికోర్టులో అప్పీలు దాఖలు చేసింది. జిల్లా జడ్జి క్రింద కోర్టుతీర్పును ధృవపరచారు. ఆ పిమ్మట ఆమె కోర్టుకు అప్పీలు చేసింది. హైకోర్టు న్యాయమూర్తి శ్రీ మహారాజన్ భార్య బుద్ధి పూర్వకంగా భర్తనుండి వేరైందని తాము నమ్మడం లేదని అంటూ అమెకు అనుకూలంగా తీర్పు చెప్పారు. హైకోర్టు జడ్జి తీర్పు పైన భర్త దాఖలు చేసిన అప్పీలును హైకోర్టు డివిజన్ బెంచి ఇప్పుడు త్రోసి పుచ్చింది.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ సి. గోవిందన్‌నాయర్, న్యాయమూర్తి శ్రీ ఎ. రామస్వామి తీర్పు చెబుతూ, ఈ రోజులలో కుటుంబ పోషణకు భర్త భార్య ఇద్దరూ ఉద్యోగం చెయ్యవలసిన అవసరం కనిపిస్తున్నదని, అటువంటప్పుడు భార్య భర్తను కాని, భర్త భార్యను కాని ఏ ఉద్యోగం మానిపించమని అని ఒత్తిడి పెట్టడం సమంజసమా కాదా అన్న విషయాన్ని న్యాయస్థానం ఆలోచించాలని భార్య కేవలం భర్తపైన ఆధారపడ అతని పోషణలో ఉండాలని, భార్య పోషణ భారం యావత్తు భర్తదేనన్న పాతకాలపు అభిప్రాయం ఇప్పుడు చెల్లదని పేర్కొన్నారు.

ప్రస్తుతపు కేసులో భార్య భర్తతో కాపురానికి ఇష్టపడటం లేదనిగాని, భర్త పనిచేస్తున్న చోటికి బదిలీ చేయించుకోవాలని ఆమె ప్రయత్నించలేదని కాని అనుకోవడానికి ఆధారాలు ఏమీ లేవు. పైగా భార్య పనిచేస్తున్న పూరిలో గాకపోయినా ఆ సమీపంలోని చోట తను ఉద్యోగం చెయ్యడానికి భర్త ఎటువంటి ప్రయత్నము చెయ్యలేదు. నేను భర్తను గనుక నేను చెప్పినట్లు భార్య వినాల్సిందే అనే పట్టుదలతో ప్రతిష్ఠకోసం ఆయన ప్రాకులాడుతున్నట్లు కనిపిస్తోంది అని ఈ తీర్పులో పేర్కొన్నారు. ఈ వివాదములో న్యాయసహనం కల్పించుకోవలసిన అగత్యంలేదని, భార్యాభర్తలు వివేకం తెచ్చుకొని పరస్పరం అర్థం చేసుకోవడం మంచిదని చెబుతూ, అప్పీలును త్రోసిపుచ్చారు. ఈ వివాదానికి సంబంధించిన వ్యక్తులు—భర్త సిల్వనాథన్—భార్య సులోచన, మాధవన్ మధురైజిల్లాలో తాలూకా ఆఫీసు గుమాస్తా. సులోచన వక్కిన రామనాథపురంజిల్లాలో పంచాయతి పాటశాల ప్రధానోపాధ్యాయిని. వీరిద్దరు వివాహం అయిన తరువాత 12 రోజులుమాత్రం కాపురం చేశారు. వీరికొక బిడ్డకూడా కలిగింది. బిడ్డ తల్లివద్ద ఉంటున్నది.

కదిరి తూర్పు సమితి రాట్నాలపల్లి పట్టుఉత్పత్తి రైతులకు ఆంధ్రాబ్యాంకు రూ.1,18,750లు బుణాలుపంపిణీ చేసింది. రైతుల తరపున శ్రీ కె. వెంకటరెడ్డి, బి.డి.వో. శ్రీ జి. శివగిరిరావుకు తుపాను బాధితుల సహాయార్థం రూ 1016ల డ్రాఫ్టును అందజేస్తున్న దృశ్యం.

అనంతపురం గిల్డ్ ఆఫ్ సర్వీసు బాలికోన్నత పాటశాల వార్షికోత్సవ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీ కె. యస్. శర్మ అధ్యక్షోపన్యాసం చేస్తున్న దృశ్యం. పాటశాల కరస్పాండెంట్ శ్రీమతి నవనాథ్, కార్యదర్శి శ్రీమతి రుక్మిణి విశ్వనాథార్థి, శ్రీమతి అన్నపూర్ణా శర్మ, డిప్యూటి విద్యాశాఖాధికారి శ్రీ సి.వి.సుబ్బారావు(విదర)లనుఈ చిత్రంలో చూడవచ్చు.

ఉద్యోగాలలో స్త్రీలకు రిజర్వేషన్: రాష్ట్రమహిళా సమాఖ్య విజ్ఞప్తి

అనంతపురం, జనవరి 22: ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 5 వ సమావేశాలు పైత పూరు కన్యక పరమేశ్వరీ ఆలయమున 500 మంది ప్రతినిధులతో జయప్రదముగా జరిగినవి. ఇటీవల 'జాండా' ఆవిష్కరణ శ్రీమతి జ్యోతిభట్ల సుబ్బమ్మ గావించారు. సమావేశమున ధరల పెరుగుదల, హిందూ వారసత్వపు బిల్లు, సమానవేతన విధానము, వైద్య సవుకర్యాలు, స్త్రీ శిశు సంక్షేమం, పరకట్ట దురాచారాలు, సాంఘిక సమానత, రాయలసీమ అభివృద్ధి, ఆదితర అంశాలపై చర్చలు జరిపి తీర్మానాలు ఆమోదించారు. ముందుగా హైమవతి అతిథులకు స్వాగతము పలికారు. శ్రీమతి ప్రేమపావని పరిచయ ప్రసంగం గావించారు. బి.రాజమ్మ స్వాగత ప్రశస్తి చదివారు.

సమావేశమునకుముందు తుపాను మృతుల పట్ల సానుభూతి సూచకంగా 5 నిముషములు నుస్తబ్ధము పాటించారు.

9 వ తేది పట్టణమున మహిళలు పూలేగింపుతో అరిత కళా పరిషత్‌కువచ్చి బహిరంగ సభకు హాజరైనారు. సభకు శ్రీమతి బి. పార్వతమ్మ అధ్యక్షత వహించారు. అఖిల భారత మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి విమల ఘటాకి తన ప్రసంగములో దేశములో తమ సంస్థకు 5 లక్షల మంది సభ్యులుండగా ఆంధ్రలోని ఒక లక్ష మంది సభ్యులుండుట సంతోషమన్నారు. రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి కే. లోగిరి (గ్రామిణి గౌరి) శ్రీమతి. పార్వతి కృష్ణన్ (పెద్దవాంటు సభ్యురాలు) శ్రీమతి గుబ్బల సరళాదేవి (స్త్రీ ల పట్టుకులకు ముఖ్యంగా ఈ సమాఖ్య పోరాడుతుందని, పట్టుకులు ఘర్షణగా యున్నదనాని వాటిని పెంపొందానికి ఒక ట్రస్టుబ్యూరో ఏర్పాటుకు మన్యతలో కృషి చేయాలని చెప్పారు. ఈ సంస్థ అనేక సమాజోన్నత విద్యాసంస్థలను ప్రారంభించి, సంవత్సరమునకుకొండు లక్షలమంది మహిళలకు విద్య నెర్పిస్తున్నారని, మహిళలకు ఉద్యోగ కాశములు మరింత ఎక్కువచేసి ప్రభుత్వంలో రిజర్వేషను చేయాలని, శిశు సంరక్షణ కేంద్రములను ప్రతి పెద్ద గ్రామంలోను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తుపాను బాధితుల సహాయమునకు మహిళలు బాగా డబ్బు వసూలు చేస్తారని త్వరలో శ్రీమతి అరుణ అసఫాలి పర్యటించి బాధితులకు సహాయమును అందచేస్తానని చెప్పారు. శ్రీమతి హైమవతి స్వాగతం పలుకగా శ్రీమతి బి. రాజమ్మ వందన సమర్పణ చేసారు. (స్వ. వి.)

సర్కస్ సింహం కాల్చివేత

నెవుల్స్, జనవరి 22: సర్కస్ ప్రదర్శన జరుగుతుండగా సింహం ఒకటి బోనునుండి తప్పించుకుంది. తప్పించుకున్న సింహం తన దారిని తాను పారిపోకుండా నెరుగా ప్రేక్షకులవైపే అడుగులు వేయసాగింది.

ఇంకేముంది. ఎక్కడ చూచినా భయాందోళనం. ఆక్రందనలు. తొక్కిసలాట.

సింహాల మాస్టర్ నాండో ఆర్బి ఆతెంబేళ్ళ బాల సింహానికి లిరిగి బోనులోకి వెళ్ళవలసిందిగ సజ్జపెట్టటానికి ఎంతో ప్రయత్నించాడు.

ఏంటేనా ఇక లాభం లేదనుకొని పిస్టల్ తీసి రెండుసార్లు కాల్చాడు. సింహం నేలకూలింది. కూలేముందు అసలు సింహాన్ని నిలించుకుంది. చాలా అలసి కుడి భుజాన ఒక్క సారిగ పరుండి చరిచింది. అతడు మెలుకువగ తప్పించుకున్నాడు. కాని ఎంతో ఎంతోగాయాన్ని తప్పించుకోలేకపోయాడు.

ఒకేరాత్రి మూడు నిలువుదోపిడీలు

న్యూఢిల్లీ, జనవరి 22 : 5గురువ్యక్తులు రాత్రంతా కష్టపడి, తిరిగి ఒకే పూపులో తెల్లారేసరికల్లా రూ. 3278ల నగదు, 6 చేతి గడియారాలు, 2సూట్ కేసులు మంచిమంచి బట్టలు సంపాదించుకొన్నారు. నీరు నేనూ చెయ్యగలం? ఏపీ ఆ తెలివితేటలు? అవాక్కయ్యం.

ఈ 5 గురు కలిసి ఇక్కడి సివిల్‌లైన్స్ లోని బవుడేర్డ్ రోడ్డుమీద పోతున్న ఒక ఆటో రిక్షాను ఆపి కాస్త జబర్దస్తీచేసి అందులో ఉన్న ఇద్దరి వ్యక్తుల దగ్గర ఉన్న రూ 1040 నగదు, చేతి గడియారాలు లాక్కొన్నారు. నరే బోణి మంచిదనుకొని అదే పూపులో లజపత్‌నగర్ మూల్‌చందఆస్పత్రి వద్దంతో ఆటోసుఆపి అందులో వ్యక్తివద్ద వున్న త్రీవీకెస్, చేతి గడియారం రూ. 1838 నగదు కాజేశారు. ఇక తెల్లవారుతుండగా ఆర్. కె. పురంలో స్కూటర్ మీద 3గురువ్యక్తులుకట్టకట్టుకొని వెడుతూఉంటే అపిసూట్‌కేస్, చేతిగడియారాలు, మరో రు. 400 నగదు నిలువుదోపిడి చేశారు మరి ఇన్ని పనులు ఇంత త్వరలో ఎలా చక్కబెట్టారని మీరనుకోరేం? కాదుంటే కాని పని కాదుకదా! ముందుగా పంజాబ్ నో వెళ్ళి అక్కడ పోయి కారుని కైంకర్యం చేసి తమ పనులు సునాయాసంగా చేసుకొన్నారు.

Printed and Published by S. Nageswara Rao Estate, Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radhakrishna, Phones 76555, 55867.

నేరుగా కొనుగోలు చేయు అపీసర్లకు

ముఖ్య గమనిక

IS 1239 (పార్టు I) 1973 స్పెసిఫికేషన్ ప్రకారం గాల్వనైజ్డ్ స్టీల్ ట్యూబులు 15mm (1/2") నుండి 100mm (4") వరకు అన్ని మందములలో DGS&D ఫారం 131 పైన లభించును.

జెనిత్ స్టీల్ పైప్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

ZENITH steel pipes

195, చర్చి గేటు రిక్లెమేషన్

మోతి మహల్, బొంబాయి - 400 020

అధికృత డిస్ట్రిబ్యూటర్లు:

శ్రీ కృష్ణా అండ్ కంపెనీ

ఫోన్: 75442
11—39—22
కాటూరివారి వీధి,
విజయవాడ-520 001.

ఫోన్: 76094
5/5/89—32
సారా ఐరన్ మార్కెట్,
సికింద్రాబాదు-500 003.

Savarna

హరిజన వాడలో అగ్నిప్రమాదం: వృద్ధుని దుర్మరణం

నిడుబ్రోలు, జనవరి 22 : గుంటూరు జిల్లా ఇంటూరు హరిజనవాడలో సంభవించిన ఒక అగ్నిప్రమాదంలో 70 ఏళ్ళ వృద్ధుడు దుర్మరణం పాలైనాడు. 15 కుటుంబాలు నిరాశ్రయులైనారు. అగ్నిప్రమాదానికి గురైన ఇళ్ళు ఊడ్చివేసినవి. ప్రమాదానికి కారణం తెలియలేదు.

పరుచూరు కాంగ్రెస్ సీటుకు వేమవరపు వేంకటేశ్వరు దరఖాస్తు

హైదరాబాద్, జనవరి 22:—అఖిల భారత రజక మహా సంఘాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కాంగ్రెస్‌సంఘ ప్రధాన కార్యదర్శి, ప్రకాశంజిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు పరుచూరు నియోజకవర్గంనుండి పోటీ చేయుటకు కాంగ్రెస్ టిక్కెట్టుకు దరఖాస్తు చేశారు.

గత 30 సం. మొలలో రజకులకు అసెంబ్లీలోను, కౌన్సిల్‌లోను ప్రాతినిధ్యం లభించలేదని, ఆందువల్ల శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లుకు ఈసారి అవకాశం ఇవ్వాలని శ్రీ బ్రహ్మానందరెడ్డిని రజకుల ప్రతినిధివర్గం బృందం కలుసుకుని విజ్ఞప్తి చేసింది.